## క్లుప్తంగా

### నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**పెనమలూరు:** పెనమలూరు సెక్షన్ పరిధిలో విద్యుత్‌లైన్ల మరమ్మతులు కారణంగా శని వారం ఉదయం ఎనిమిది నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరాకు అంత రాయం ఉంటుందని ఈఈ ఆపరేషన్స్ పి.హరి బాబు ఒక ప్రకటనలో తెలిపారు. గంగూరు, గోసాల, వణుకూరు గ్రామాల్లో విద్యుత్ సర ఫరా నిలుపుదల చేస్తామని స్థానికులు సహక రించాలని కోరారు.

### ఆంగ్లంపై పట్టు సాధించాలి



**గన్నవరం:** పోటీ ప్రపంచంలో విద్యార్థులు రాణించాలంటే మాతృభాషతో పాటు ఆం గ్లంపై పట్టు సాధించాలని వీకేఆర్ కళాశాల ప్రిన్సిపాల్ డి.శ్రీనివాసరావు అన్నారు. కళా శాలలో బెంగళూరుకు చెందిన ఉన్నతి సంస్థ ఆధ్వర్యాన గత నెల రోజులుగా జరుగు తున్న ఆంగ్ల భాషపై శిక్షణ కార్యక్రమం శుక్రవారంతో ముగిసింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఆంగ్లంపై పట్టు సాధించడం ద్వారా దేశవిదేశాల్లో ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాలను పొందవచ్చని తెలిపారు. అనంతరం విద్యార్థులకు శిక్షణ ఇచ్చిన నగీనాను దుశ్శాలువాతో సత్కరిం చారు. అధ్యాపకులు జనని, నవీన్, సుధీర్, రాంబాబు, నాగరాజు, శ్యామల పాల్గొన్నారు.

### యార్లగడ్డ వెంకట్రావ్ అత్యుత్సాహం

**విజయవాడరూరల్:** సస్పెండ్ అయిన వలం టీర్లు టీడీపీలో చేరినట్టు పార్టీ కండువాలను వేయడం టీడీపీ అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావ్ అత్యుత్సాహం చూపినట్లుగా ఉందని అం బాపురం గ్రామ వైఎస్సార్ సీపీ కన్వీనర్ నల్ల మోతు చంద్రశేఖర్, కోకన్వీనర్ తోడేటి బెంజి మెన్ అన్నారు. శుక్రవారం గ్రామ పార్టీ కార్యా లయంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. అంబాపురం గ్రామంలో ఆరు గురు వలంటీర్లు విధులు సక్రమంగా నిర్వహిం చలేదని ఎంపీడీఓ ఎ.శ్రీరమ్య మార్చి నెలలో సస్పెండ్ చేశారు. సస్పెండ్ అయిన వలంటీర్లు తమ పదవులకు రాజీనామా చేసి టీడీపీలో చేరినట్లు కట్టుకథలు అల్లి అత్యుత్సాహం చూపిన యార్లగడ్డ చర్యలకు ప్రజలు నవ్వుకుం టున్నారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో వల్లభనేని వంశీమోహన్ హ్యాట్రిక్ సాధించడం ఖాయమని వారు ధీమా వ్యక్తం చేశారు. తోడేటి కిషోర్, సాంగా దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

### పలువురికి ఆర్థిక సాయం

**గన్నవరం రూరల్:** మండలంలోని సూరంపల్లి గ్రామంలో శుక్రవారం తోట సీతారామయ్య, సీతారామమ్మ ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఛైర్మన్ తోట వెంకయ్య పలువురు పేదలకు ఆర్థిక సాయం అందించారు. ఇంటి పైకప్పు రేకుల నిర్మాణం కోసం గుడ్డేటి శేషమ్మ, పుల పాక బాయమ్మలకు ఆర్థిక సాయం, వృద్ధు రాలు ఏసమ్మకు తోడ్పాటునందించారు. సహ కార బ్యాంకు అధ్యక్షుడు ఏడుకొండలు, గ్రామ వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు కే శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

### దివ్యాంగురాలికి ఇంటివద్ద పెన్షన్ పంపిణీ



**నున్న(విజయవాడరూరల్):** నున్న గ్రామంలో దివ్యాంగురాలు పెద్దిరెడ్డి అమ్మాజీకి ఇంటివద్ద వెల్ఫేర్ అసిస్టెంట్ ఎస్.మీనా శుక్రవారం పెన్షన్‌ను అందజేశారు. 82 మంది దివ్యాంగు లకు సచివాలయ సిబ్బంది వారి ఇళ్లకు వెళ్లి ఒక్కొక్కరికి మూడు వేల రూపాయల చొప్పున పెన్షన్ అందజేయడం జరిగిందని గ్రామ పంచాయతీ కార్యదర్శి జీటీవీ రమణ తెలిపారు.

### బీబీగూడెంలో వైఎస్సార్ సీపీ ఆత్మీయ సమావేశం

**గన్నవరం రూరల్:** మండలంలోని బీబీ గూడెం గ్రామంలో గురువారం రాత్రి వైఎ స్సార్ సీపీ ఆత్మీయ సమావేశం నియోజక వర్గ ఎన్నికల ఇన్‌ఛార్జి రామిశెట్టి వెంకటేశ్వర రావు ఆధ్వర్యంలో జరిగింది. రానున్న ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేయాలని ఆయన చెప్పారు. గడచిన నాలు గున్నరేళ్లలో ప్రతీ గడపకు సంక్షేమాన్ని అం దించిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గొప్పదనాన్ని అందరికీ వివరించాలని సూచించారు. ముఖ్యంగా రైతాంగానికి ఆయన చేసిన మేలును వివరించారు. సీని యర్ నాయకులు ఆంజనేయులు, మండల పార్టీ అధ్యక్షుడు నీలం ప్రవీణ్‌కుమార్, రాష్ట్ర బీసీ విభాగం కార్యదర్శి జె.రామ్మోహన రావు, జెడ్పీటీసీ సభ్యురాలు ఎలిజబెత్ రాణి, జిల్లా క్రిస్టియన్ సెల్ అధ్యక్షుడు పి.జ యరాజు తదితరులు పాల్గొన్నారు.

# జగ్జీవన్‌రామ్ సేవలు మరువలేనివి

- మంత్రి జోగి రమేష్
- ఘనంగా బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి

**పెనమలూరు:** స్వాతంత్ర్య సమరయోధుడు, మాజీ ఉపప్రధాని, డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ సేవలు ఎన్నటికీ మరువలేనివని రాష్ట్ర గృహనిర్మాణ శాఖ మంత్రి, పెనమలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి జోగి రమేష్ అన్నారు. గంగూరులోని పెన మలూరు నియోజకవర్గ వైఎస్సార్ సీపీ కార్యా లయంలో శుక్రవారం బాబు జగ్జీవన్‌రామ్ జయం తి వేడుకలు నిర్వహించి, ఆయన ఫొటోకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సం దర్భంగా మంత్రి రమేష్ మాట్లాడుతూ జగ్జీవన్ రామ్ దళితజన బాంధవుడని, సంఘసంస్కర్తగా ఎనలేని సేవ చేశారన్నారు. నేటి యువత ఆయన ఆశయాలను నెరవేర్చే విధంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గుమ్మడి విజయ్ కుమార్, మరీదు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

**యనమలకుదురులో...**

యనమలకుదురు చింతల కట్ట వద్ద బాబూ జగ్జీవ న్‌రామ్ విగ్రహానికి జోగి రాజీవ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్‌కట్ చేశారు. నేతలు అన్నే శ్రావణ్‌కుమార్, శేషుబాబు, సురేష్, యోబు, వరప్రసాద్, రమేష్, దశమంతరావు, విజయ్‌కుమార్, అష్రఫ్, కరీమ్, కత్తెర బాషా, ఇమ్రాన్, వినోద్, కోటేశ్వరమ్మ, శ్రీనివాసరెడ్డి, బాల కృష్ణ పాల్గొన్నారు. పోరంకి బీజేఆర్‌నగర్‌లో జరిగిన కార్యక్రమంలో జోగి రాజీవ్ బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. నాగరాజు, శ్రీరాములు, కోటేశ్వరరావు, కె.నాగేశ్వర రావు, రవీంద్ర, బాబురావు పాల్గొన్నారు. అలాగే కానూరు జీవన్ సమతా సొసైటీ ఆధ్వర్యంలో జగ్జీవ న్‌రామ్ జయంతి చేశారు. వి.సుబ్రహ్మణ్యం, అనప ర్తి గుప్తా, జయసూర్య, అజరయ్య, నాగరాజు పాల్గొన్నారు. కానూరు అశోక్ జిమ్‌లో మాతృహృద య్ సేవా సంఘ్ ఆధ్వర్యంలో జగ్జీవన్‌రామ్ జయం తిని నిర్వహించారు. పెనమలూరు, వణుకూరు గ్రామాల్లో కూడా బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి.

**గన్నవరం రూరల్:** బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా సూరంపల్లి గ్రామంలోని ఆయన విగ్ర హానికి వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోట వెంకయ్య పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వెంకయ్య జగ్జీవన్‌రామ్ సేవలను కొని యాడారు. మండల వ్యవసాయ సలహా మండలి డైరెక్టర్ పామర్తి మాధవరావు, సహకార బ్యాంకు అధ్యక్షుడు తుల్లిమిల్లి ఏడుకొండలు, గ్రామపార్టీ అధ్యక్షుడు శ్రీనివాసరావు, గ్రామ పార్టీ యూత్ విభాగం అధ్యక్షుడు ప్రత్తిపాటి రాజా, అజయ్ సాహు, కిరణ్, నవీన్ పాల్గొన్నారు.



గంగూరు పార్టీ కార్యాలయంలో జగ్జీవన్‌రామ్‌కు నివాళులర్పిస్తున్న మంత్రి జోగి రమేష్



నున్నలో జగ్జీవన్‌రామ్ చిత్రపటం వద్ద నివాళులు

**గన్నవరం:** స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో శుక్రవారం బాబూజగ్జీవన్‌రామ్ జయంతి వేడుక లను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఎండీ.గౌసాని, పలువురు నేతలు నివాళులర్పిం చారు. దళితుల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. పార్టీ బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి జలసూత్రం రామ్మోహన్‌రావు, నాయ కులు సురేష్, రంగారావు, పాలిమేర పేతురు, నాని బాబు, సూరెడ్డి మణిమ్మ, అరుణకుమారి పాల్గొ న్నారు. స్థానిక సుందరయ్య పార్కు వద్ద జగ్జీవన్ రామ్ విగ్రహానికి వైఎస్సార్ సీపీ క్రిస్టియన్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు పోలిమెట్ల జయరాజు, కార్యదర్శి బోకినాల శామ్యూల్, సంయుక్త కార్యదర్శులు మాతంగి సదాలక్ష్మి, ఈదా భరత్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాచేటి మురళీ, పార్టీ నేతలు పుష్పాంజలి ఘటించారు. కేసరపల్లిలోని జగ్జీ వన్‌రామ్ విగ్రహానికి గ్రామ పెద్దలు పుష్పనాథం, శేషుబాబు, శివాజీ, వంశీ, వరప్రసాద్, పలువురు యువకులు పూలమాలలు వేసి నివాళులర్పిం చారు.

**హనుమాన్‌జంక్షన్ రూరల్:** బాపులపాడు మండలం కె.సీతారామపురంలో మాజీ ఉపప్రధాని బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా శుక్రవారం ఆయన విగ్రహానికి సర్పంచ్ చెన్నుబోయిన వెంకట మహాలక్ష్మి, ఎంపీటీసీ సభ్యురాలు చెన్నుబోయిన వెంకటేశ్వరమ్మ, మండల వ్యవసాయ సలహా మం డలి చైర్మన్ పడకల వీర్రాజు, ఉపసర్పంచ్ బీ బాబు, ఎంపీటీసీ మాజీ సభ్యుడు శివయ్య, వైఎస్సార్ సీపీ గ్రామ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు వెంకటభ ద్రయ్య, జక్రయ్యలు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. పలువురు వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

**ఉయ్యూరు:** మాజీ ఉపప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు పట్టణంలోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో శుక్రవారం ఘనంగా జరి గాయి. జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి రాష్ట్ర గృహ నిర్మాణశాఖ మంత్రి జోగి రమేష్ తనయుడు జోగి రోహిత్ పూలమాల వేసి నివాళులర్పించారు. సీడీసీ చైర్మన్ రాజులపాటి రామచంద్రరావు, పార్టీ పట్టణ అధ్యక్షుడు షేక్ అబుకలాం, ప్రభుత్వాసుపత్రి చైర్మన్ జంపాన కొండలరావు, కాపు సంఘం జిల్లా అధ్యక్షుడు దాసు శ్రీనివాసరావు, దళిత వేదిక వ్యవ స్థాపకుడు పీ నాగకుమార్, ఎస్సీ విభాగం నాయకులు గెత్తం విజయ్‌కుమార్, పల్లి అశోక్ జగ్జీవన్‌రామ్ సేవలను కొనియాడారు. జ్యోతిర్మయి, ఇందిరా ప్రియదర్శిని, బాలి, ఉయ్యూరు సుధాకర్, ఎంజే రవి, గద్దం చైతన్య, రసూల్, రాజేష్‌ఖన్నా పాల్గొన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో జగ్జీవన్‌రామ్ జయంతిని ఘనంగా నిర్వహించారు.

**కంకిపాడు:** ప్రజాపోరాట సమితి ఆధ్వర్యంలో కంకి పాడులోని సంఘ కార్యాలయంలో శుక్రవారం జగ్జీ వన్‌రామ్ చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. సమితి వ్యవస్థాపకుడు ముప్పాల అన్వేష్, నియోజకవర్గ అధ్యక్షుడు వడ్లాది ప్రసాద్, రాష్ట్ర కార్యదర్శులు నాగరాజు, చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు. రాష్ట్ర ఉపాధ్యాయ సం ఘం ఆధ్వర్యంలో జగ్జీవన్‌రామ్ జయంతి వేడుక లను ఘనంగా నిర్వహించారు. పునాదిపాడులోని ప్రధాన కూడలిలో జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. సంఘం జిల్లా అధ్యక్షుడు పీకా ఇమ్మానుయేలు మాట్లాడుతూ జగ్జీ వన్‌రామ్ ఆశయాల సాధనకు పాటుపడాలని పిలు పునిచ్చారు. సంఘం నాయకులు ఏ.శ్రీనివాసమూ ర్తి, ఎంవీ శ్రీనివాస్, సీఎం.దాస్, నాగేశ్వరరావు, ఎం.ప్రభాకర్, పి.సురేష్‌బాబు, జే.మోహనగాంధీ, జి.జయరాజు, వై.శ్రీనివాస్, మిత్రా, యాకోబు పాల్గొన్నారు.



గన్నవరంలో జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాల వేస్తున్న జయరాజు

**ఉంగుటూరు:** దళిత, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి బాబూ జగ్జీవన్‌రామ్ ఎనలేని కృషి చేశారని వైఎస్సార్ సీపీ మండల జనరల్ సెక్రటరీ విశ్వనాథపల్లి రవికుమార్ అన్నారు. తేలప్రోలులో శుక్రవారం వైఎస్సార్ సీపీ, ఎమ్మార్పీఎస్ నాయ కుల నేతృత్వంలో జగ్జీవన్‌రామ్ విగ్రహానికి నివాళు లర్పించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎం పీడీఓ మహేశ్వరరావు, సూపరింటెండెంట్ బసవయ్య జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి నివాళుల ర్పించారు.

**నున్న(విజయవాడరూరల్):** నున్న గ్రామ పం చాయతీ కార్యాలయంలో జగ్జీవన్‌రామ్ జయంతి శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ పం చాయతీ కార్యదర్శి జీటీవీ రమణ జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిం చారు. పేదల అభ్యున్నతికి పాటు పడిన జగ్జీవన్ రామ్ సేవలు మరువలేనివని అన్నారు. కార్యా లయ సిబ్బంది పాల్గొన్నారు. అలాగే ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో జగ్జీవన్‌రామ్ జయంతి జరిగింది. మహాజన సోషలిస్ట్ పార్టీ ఉమ్మడి కృష్ణాజిల్లా ప్రధాన కార్యదర్శి మంద వేణుబాబు మాదిగ, ఆ పార్టీ మండల నాయకుడు కోటేశ్వరరావు మాదిగ, పలువురు దళిత నాయకులు జగ్జీవన్‌రామ్ చిత్రప టానికి నివాళులర్పించారు.



యనమలకుదురులో కేక్‌కట్ చేస్తున్న జోగి రాజీవ్, పార్టీ నేతలు



సూరంపల్లిలో జగ్జీవన్‌రామ్‌కు నివాళులర్పిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



ఉయ్యూరు వైఎస్సార్ సీపీ కార్యాలయంలో నివాళులర్పిస్తున్న పార్టీ శ్రేణులు

**రామవరప్పాడు:** మాజీ ఉపప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా శుక్రవారం ప్రసాదం పాడులో ఆయన చిత్రపటానికి పలువురు నాయ కులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గొల్లపూడి మార్కెట్‌యార్డ్ మాజీ చైర్మన్ కొమ్మా కోటేశ్వరరావు మాట్లాడుతూ జగ్జీవన్ రామ్ నేటి తరానికి ఆదర్శనీయమన్నారు. కార్య క్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు సువర్ణరాజు, మాజీ ఉపసర్పంచ్ చెన్ను కమల్‌రాజు, సొసైటీ చైర్మన్ సాదం వెంకటేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యుడు దూరు రత్నం, రవికుమార్ పాల్గొన్నారు.



కేసరపల్లిలో జగ్జీవన్‌రామ్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు



గన్నవరం వైఎస్సార్ సీపీ కార్యాలయంలో జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు



కె.సీతారామపురంలో జగ్జీవన్‌రామ్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



కంకిపాడులో నివాళులర్పిస్తున్న ప్రజా పోరాట సమితి ప్రతినిధులు



పునాదిపాడులో నివాళులర్పిస్తున్న ఎస్టీయూ నాయకులు

# అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యం

మంత్రి జోగి రమేష్

**కంకిపాడు:** అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా వైఎస్సార్ సీపీ ప్రభుత్వం పనిచేస్తుందని రాష్ట్ర గృ హనిర్మాణశాఖ మంత్రి జోగి రమేష్ అన్నారు. కంకిపాడులో శుక్రవారం ఇంటింటి ప్రచారం చేప ట్టారు. ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పాలన వివరించారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి జోగి రమేష్ మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుం చి అన్ని వర్గాలకూ సంక్షేమాన్ని దరిచేసింద న్నారు. సంక్షేమ ఫలాలు ప్రతిఒక్క ఇంటికీ చేరు తున్నాయని చెప్పారు. ప్రభుత్వం పట్ల ప్రజల్లో పెరుగుతున్న ఆదరణ చూసి ప్రతిపక్షాలు ఓర్వలే కపోతున్నాయని విమర్శించారు. టీడీపీ, జన సేన, బీజేపీ కూటమి ఏకమై ప్రభుత్వంపై దాడులు చేస్తున్నాయన్నారు. ప్రభుత్వంపై అర్థర హిత ఆరోపణలతో బురద చల్లేయత్నం చేస్తు న్నాయని ఆరోపించారు. ఎవరెన్ని కుట్రలు పన్నినా, సంక్షేమాన్ని అందిస్తున్న ప్రభుత్వానికి ప్రజలు బాసటగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. సీఎం జగనన్నకు అండగా నిలిచి సంక్షేమ ప్రభు త్వాన్ని తిరిగి అధికారంలోకి తెచ్చుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు బాకీ బాబు, ఏఎంసీ వైస్‌చైర్మన్ మాదు వసంతరావు, సర్పంచ్‌లు బాకీ రమణ, బాయి రెడ్డి నాగరాజు, మేరుగు విజయచంద్రశేఖర్, సీహెచ్ ఆదర్శకుమార్, చిప్పల రామదాసు, ఎం పీటీసీ సభ్యులు చిట్టూరి ప్రసాద్, వడుగు శ్రీనివా సరావు, బూరగ బాలాజీ, షేక్ అమీనాబి, సీహె చ్‌సీ చైర్మన్ మేదంద్రావు కుటుంబరావు, కమ్మ, సగర, టిడ్కో డైరెక్టర్లు రామినేని రమాదేవి, నక్కా శ్రీనివాసరావు, పి.రాఘవరావు తదితరులు పాల్గొన్నారు.



కంకిపాడులో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న మంత్రి జోగి రమేష్

**ఇఫ్తార్ విందులో పాల్గొన్న మంత్రి..**

**కంకిపాడు:** కంకిపాడు ప్రధాన మసీదులో శుక్ర వారం నిర్వహించిన ఇఫ్తార్ విందు కార్యక్రమం లో మంత్రి జోగి రమేష్ పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా పలువురు ముస్లిం పెద్దలు ఈద్గా సమ స్యతో ఇబ్బందులు పడుతున్నామని, సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. మంత్రి మాట్లాడుతూ సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనం తరం ఇఫ్తార్ విందు ఇచ్చి భోజనం వడ్డించారు. మంత్రి జోగి రమేష్‌ను ముస్లిం పెద్దలు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పలువురు వైఎ స్సార్ సీపీ నేతలు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

### రంజాన్ మాసం పవిత్రమైనది

**గన్నవరం రూరల్:** మండలంలోని గ్రామాల్లో రంజాన్ నెల చివరి శుక్రవారం సందర్భంగా జుమాతుల్ ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి. ముస్తా బాద మసీదులో ఇమాం ఇక్బాల్ ఆధ్వర్యంలో ప్రార్థనలు నిర్వహించారు. ఆయన సందేశమిస్తూ రంజాన్ నెల అతి పవిత్రమైనదని, నెల రోజుల పాటు కఠోర ఉపవాసాలు ఉంటారని తెలిపారు. ఈ నెలలో దానధర్మాలు చేయాలన్నారు. రేపు రాత్రి షబే ఖదర్ జరుగుతుందని చెప్పారు.

### విద్యుత్ వైర్ల సమస్య పరిష్కారం

**గన్నవరం రూరల్:** మండలంలోని బీబీగూడెం గ్రామంలో విద్యుత్ వైర్ల సమస్యను ఆ శాఖ అధికారులు శుక్రవారం పరిష్కరించారు. విద్యుత్ వైర్లు తక్కువ ఎత్తులో ఉండటంతో, గడ్డి తరలించే వాహనాలతో ఇక్కట్లు ఏర్ప డ్డాయి. ఈ సమస్యను స్థానికులు ఏఈ వెం కటరాజు దృష్టికి తీసుకువెళ్లడంతో కొత్తగా స్తం భాలు ఏర్పాటు చేసి విద్యుత్ వైర్లు ఎత్తుగా వాహనాలకు ఇబ్బందులు లేకుండా చేశారు.

### సొంత గూటికి సుబ్బారావు

**రామవరప్పాడు:** ఇటీవల టీడీపీలోకి వెళ్లిన విజయవాడరూరల్ మండలం ప్రసాదంపాడుకు చెందిన కూరాకుల సుబ్బారావు శుక్రవారం తిరిగి వైఎస్సార్ సీపీలో చేరారు. గొల్లపూడి మార్కె ట్‌యార్డ్ మాజీ చైర్మన్ కొమ్మా కోటేశ్వరరావు వైఎస్సార్ సీపీ కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానిం చారు. సుబ్బారావు మాట్లాడుతూ పెత్తందార్ల పార్టీలో ఇమడలేక తన సొంత పార్టీలోకి వచ్చి నట్లు తెలిపారు. జెడ్పీటీసీ సభ్యుడు సువర్ణరాజు, మాజీ ఉపసర్పంచ్ చెన్ను కమల్‌రాజు, రూరల్ మండల అధ్యక్షుడు రంగారావు పాల్గొన్నారు.

# వైఎస్సార్ సీపీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం

గన్నవరం ఎమ్మెల్యే అభ్యర్థి వల్లభనేని వంశీమోహన్

**రామవరప్పాడు:** రాష్ట్రాభివృద్ధి జరగాలన్నా, సం క్షేమ పథకాలు కొనసాగాలన్నా వైఎస్సార్ సీపీ తోనే సాధ్యమని ఆ పార్టీ గన్నవరం ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ వల్లభనేని వంశీమోహన్ అన్నారు. ప్రసాదంపాడు బల్లెంవారివీధి పరిధిలో శుక్ర వారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహిం చారు. గడప గడపకూ పర్యటించి ప్రభుత్వ సం క్షేమ పథకాలను వివరించారు. ప్రజలను ఆప్యా యంగా పలకరిస్తూ తమ విలువైన ఓట్లు ఫ్యాను గుర్తుపై వేసి అఖండ విజయం చేకూర్చాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా వంశీ మాట్లా డుతూ పేదల ప్రభుత్వమైన వైఎస్సార్ సీపీకే ప్రజామద్దతు ఉందన్నారు. సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అందించిన సంక్షేమ పథకాలే ఎన్ని కల్లో మమ్మల్ని గెలిపిస్తాయన్నారు. జగన్ ఒక్కడిని ఎదుర్కొనే దమ్ములేక చంద్రబాబు కుట్ర రాజకీయాలకు తెర లేపుతున్నారన్నారు. పేదలంటే చంద్రబాబుకు చిన్నచూపని పింఛన్ పంపిణీ అడ్డగింపే దీనికి ఉదాహరణ అన్నారు. రానున్న ఎన్నికల్లో గన్నవరం నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీ జెండా ఎగరేద్దామని పిలుపుని చ్చారు. తమ విలువైన ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి పెత్తందార్లను తరిమికొట్టాలని పేర్కొన్నారు. గొల్లపూడి మార్కెట్‌యార్డ్ మాజీ చైర్మన్ కొమ్మా కోటేశ్వరరావు, ఎంపీపీ చెన్ను ప్రసన్నకుమారి, జెడ్పీటీసీ సభ్యుడు సువర్ణరాజు, నియోజకవర్గ ఎలక్షన్ ఇన్‌చార్జి ఆర్.వెంకటేశ్వరరావు, పార్టీ రూరల్ మండలాధ్యక్షుడు శీలం రంగారావు, రామవరప్పాడు సర్పంచ్ శ్రీదేవి, పలు గ్రామాల సర్పంచ్‌లు, నాయకులు, సొసైటీ చైర్మన్లు, ఎంపీ టీసీ, వార్డు సభ్యులు పాల్గొన్నారు.



ఎన్నికల ప్రచారం చేస్తున్న వల్లభనేని వంశీమోహన్

# వాకర్స్ నూతన కార్యవర్గం ఏకగ్రీవం

**గన్నవరం:** వాకర్స్ అసోసియేషన్ ఆఫ్ గన్నవరం శాఖ నూతన కార్యవర్గాన్ని శుక్రవారం సభ్యులు ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడిగా కేవీ ఆర్ కిషోర్, కార్యదర్శిగా ఎల్ సురేంద్ర, కోశాధి కారిగా బీ బ్రహ్మారెడ్డి ఎన్నికయ్యారు. ఈ మేరకు స్థానిక జెడ్పీ బాలురోన్నత పాఠశాల క్రీడా ప్రాం గణంలో అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు టీఎ స్ఆర్‌కే ప్రసాద్ నేతృత్వంలో కార్యవర్గం సమావేశం నిర్వహించారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గం రెండేళ్ల పాటు కొనసాగనుందని ప్రసాద్ తెలిపారు. నూతన కమిటీకి పలువురు శుభాకాంక్షలు తెలియజే శారు. అసోసియేషన్ కార్యనిర్వాహక కమిటీ సభ్యులు వెంకయ్య, జాస్తి పిచ్చయ్య, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# వంశీని అఖండ మెజార్టీతో గెలిపించుకుందాం



నందమూరులో వైఎస్సార్ సీపీ నాయకుల ప్రచారం



తేలప్రోలులో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఆదినారాయణరెడ్డి

**ఉంగుటూరు:** ఫ్యాను గుర్తుకి ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి వల్లభనేని వంశీమోహన్‌ను అఖండ మెజార్టీతో గెలిపించాలని వైఎస్సార్ సీపీ నియో జకవర్గ జేసీఎస్ కన్వీనర్ వింత ఆదినారాయణ రెడ్డి కోరారు. మండలంలోని పలు గ్రామాల్లో శుక్రవారం వైఎస్సార్ సీపీ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. తేలప్రోలులో ఆదినా రాయణరెడ్డి సంక్షేమ పథకాలను వివరించారు. ప్రజా రంజక పాలన అందిస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి గెలిపించుకో వాలని పిలుపునిచ్చారు.

అదేవిధంగా ఆముదాలపల్లి, కొయ్యగూరపాడు, పొట్టిపాడు, నందమూరు తదితర గ్రామాల్లో ప్రచారం నిర్వహిస్తున్నారు. రామకృష్ణ, శ్రీనివాస రెడ్డి, రామిరెడ్డి, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

### పేకాట ఆడుతున్న ఐదుగురు వ్యక్తుల అరెస్టు

**పెనమలూరు:** పేకాట ఆడుతున్న ఐదుగురు వ్యక్తులను పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు. పెనమలూరు సీఐ టీవీవీ.రామారావు తెలిపిన వివరాల ప్రకారం యనమలకుదురు ఎన్టీఆర్ బస్‌స్టాపు సమీపంలో పేకాట ఆడుతున్నా రన్న సమాచారంతో పోలీసులు తనిఖీ చేయగా పేకాట ఆడుతూ ఐదుగురు వ్యక్తులు పట్టుబడ్డారు. వారి వద్ద రూ. 13,300 సొమ్ము స్వాధీనం చేసుకున్నారు. నిందితులను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి అరెస్టు చేశారు.

### పొక్లయినర్ సామాను తీసుకువెళ్లిన వ్యక్తిపై కేసు

**పెనమలూరు:** పొక్లయినర్ సామాను తీసుకువెళ్లిన వ్యక్తిపై పోలీసులు శుక్ర వారం కేసు నమోదు చేశారు. పెనమలూరు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పటమట గురునానక్ కాలనీకి చెందిన ఎండి.షఫీవుల్లా కానూరు కొత్త ఆటోనగర్‌లో పొక్లయినర్ పాతసామాను వ్యాపారం చేస్తున్నాడు. కాగా అతను పొక్లయినర్ నాలుగు ట్రాక్ చైన్లు అతని షాపునకు ఎదురుగా ఉన్న ఫారూక్ షాపు ఆవరణలో ఉంచి చూడమన్నాడు. అయితే జావేద్ అనే వ్యక్తి వచ్చి షఫీవుల్లా తమ్ముడు హిదయతుల్లా తనకు డబ్బులు ఇవ్వాలని దౌర్జన్యంగా నాలుగు ట్రాక్ చైన్లు తీసుకువెళ్లాడు. దీంతో బాధితుడు పోలీసులను ఆశ్రయిం చగా కేసు నమోదు చేశారు.